‘ఆమె’కు జేజేలు..!

దమ్మపేట: సన్మానం అందుకుంటున్న జడ్జి భవాని

దుమ్ముగూడెం : మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్


భద్రాచలం : బీఆర్ఎస్ మహిళా నాయకులను సత్కరిస్తున్న నాయకులు

బూర్గంపహాడ్ : మార్కెట్ యార్డు వద్ద మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలు

‘ఎక్కడమ్మా నువ్వు లేనిది..
ఏమిటీ నువ్వు చేయలేనిది..’

అంటూ, ప్రశ్న రూపంలో ‘ఆమె’ను ప్రశంసించారు ఓ అభ్యుదయ కవి.
నిజమే కదా..! నేడు, మహిళలు అడుగిడని రంగమంటూ లేదు.

ఇలాంటి విజేతల సంఖ్య తక్కువే కావచ్చు. కానీ,
వారు సాధించిన విజయాలు మాత్రం తక్కువేం కాదు.

ఆ విజయాలన్నీ.. ‘ఆమె’కు నిరంతరం స్ఫూర్తినిస్తుంటాయి.
ఆ విజేతలంతా.. ‘ఆమె’కు మార్గదర్శకులుగా నిలుస్తుంటారు.

ఆ విజయాల స్ఫూర్తితో.. ఆ విజేతల మార్గదర్శనలో..
అవాంతరాలను అధిగమిస్తూ.. అడ్డంకులను తొలగించుకుంటూ..
‘ఆమె’- ముందుకు.. మున్ముందుకు సాగుతూనే ఉంటుంది.

‘ఎక్కడమ్మా మనం లేనిది..!
ఏమిటీ.. మనం చేయలేనిది..!!’
అంటూ, తనను తాను ప్రశ్నించుకుంటూ..
సమాధానపర్చుకుంటూ..
ఉత్సాహం నింపుకుంటూ.. ఉత్తేజం పెంచుకుంటూ..
మహిళా దినోత్సవాన ‘ఆమె’ జేజేలు అందుకుంది

రామవరం: సన్మానం అందుకున్న ఉపాధ్యాయినులు

పాల్వంచ రూరల్: జగన్నాథపురంలో ఉపాధ్యాయినులకు సన్మానం

జూలూరుపాడు: కేక్ కట్ చేస్తున్న మహిళా నాయకులు


చుంచుపల్లి : సీనియర్ మహిళలకు సన్మానం

సింగరేణి: వేడుకలో మాట్లాడుతన్న జడ్జి భానుమతి

కొత్తగూడెం ప్రగతి మైదాన్: పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సన్మానం అందుకున్న మహిళా అధికారులు, సిబ్బంది

పాల్వంచ: సన్మాన గ్రహీతలు

అశ్వారావుపేట టౌన్: మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


చర : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

మణుగూరు టౌన్ : నేతాజీ వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

అశ్వాపురం : మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ఇల్లెందు: మహిళా ఎస్సైని, సిబ్బందిని సన్మానిస్తున్న డీఎస్పీ చంద్రభాను

అన్నపురెడ్డిపల్లి: కేక్ కట్ చేస్తున్న వైద్య సిబ్బంది

యుద్ధప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్లు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8: వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను యుద్ధప్రాతిపదికన ఇస్తున్నట్లు కొత్తగూడెం ఎస్ఈ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు 55,767 కనెక్షన్లు ఉన్నాయని, 2024 నుంచి గత నెల వరకు 5,389 మంజూరు చేశామని వివరించారు. 2023 సంవత్సరంతో పోలిస్తే దాదాపు 52 శాతం పెరిగిందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, **GEDDAM UDAYA KUMAR** (OLD NAME) S/o. Raja Rao, R/o. H.No. 12-1-169, Burma camp, Kothagudem Town & Mandal, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA-507101.Changed my name as **GADDAM UDAY KUMAR** (NEW NAME) for all purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లాలోని కోర్టుల్లో లోక్ అదాలత్

ఇల్లెందు: లోక్ అదాలత్‌లో జడ్జి కీర్తి చంద్రిక

మణుగూరు టౌన్ : మాట్లాడుతున్న జడ్జి సూరిరెడ్డి

ఇల్లెందు, మార్చి 8: ఇల్లెందు కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలత్‌ను జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి నిర్వహించారు. కోర్టు ఆవరణలో శరత్ మ్యాక్స్ ఐ కేర్ విజన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మహిళా దినోత్సవంలో మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం, మార్చి 8: భద్రాచలం కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. తొలుత కక్షిదారులకు లోక్ అదాలత్ ఆవశ్యకత గురించి జడ్జి శివనాయక్ అవగాహన కల్పించారు. రాజీ మార్గమే రాజమార్గమని, దీనివల్ల మీకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 707 కేసులకు సంబంధించి రూ.65,65450 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు పులిహోర, మంచినీటి వసతి కల్పించారు. సారపాక లయన్స్‌క్లబ్, ఐటీసీ వాటర్ కూలర్లను ఏర్పాటు చేసినట్లు జడ్జి తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, మార్చి 8: మణుగూరు కోర్టులో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సూరిరెడ్డి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. లీగల్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాసరావు లోక్ అదాలత్ మెంబర్ న్యాయవాది సంధ్య, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది కోర్టు స్టాఫ్ పాల్గొన్నారు.

పర్ణశాల పుణ్యక్షేత్ర అభివృద్ధికి సహకరించండి

పర్ణశాలలో పర్యటిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పర్ణశాల, మార్చి 8: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల మరింత అభివృద్ధికి అందరూ సహకరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కోరారు. శనివారం పర్ణశాల పర్యటనలో పుణ్యక్షేత్రానికి వెళ్లే ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న వ్యాపారస్తులతో మాట్లాడారు. ఆలయానికి వెళ్లే మార్గంలో షాపులు ఉండడం వల్ల వచ్చే యాత్రికులకు అసౌకర్యంగా, షాపులు తొలగించడం వల్ల ఆలయానికి ఎదురుగా ఉన్న గోదావరి తీరం ఎంతో అద్భుతంగా ఉంటుందని, ఆలయ ప్రాంగణం చుట్టూ పక్కల మరింత అభివృద్ధి చేసి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, సీఐ అవోక్‌కుమార్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, భద్రాచలం మార్కెట్ చైర్మన్ తెల్లం సీతమ్మ, పర్ణశాల ఆలయ ఇన్‌చార్జి అధికారి అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ బదిలీ

కొత్తగూడెం అర్బన్, మార్చి 8: కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్ స్వామి బదిలీ అయ్యారు. ఆయన తన మాతృసంస్థ పంచాయతీరాజ్‌కు వెళ్లారు. ఇన్‌చార్జి కమిషనర్‌గా పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాతకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సీడీఎంఏ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె శుక్రవారం అర్ధరాత్రి విధుల్లో చేరారు.

‘ఎస్సైపై సీఐకి ఫిర్యాదు’

అశ్వారావుపేట, మార్చి 8: కోడి పుంజు అపహరణ నెపంతో దళితుడు నాగరాజును చిత్రహింసలపాలు చేసిన ఎస్సై రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ కరుణాకర్‌కు శనివారం ఫిర్యాదు చేసినట్లు దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు చెప్పారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు.

రేషన్ బియ్యం పట్టివేత

టేకులపల్లి, మార్చి 8: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాలు.. టేకులపల్లికి చెందిన బి.లాలు, బోడ బజార్‌లో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ట్రాలీలో తరలిస్తున్నాడన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ ట్రాలీని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.నిందితులైన భూక్యా లాలుపై, డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ డీటీకి అప్పగించారు.

పేకాట జూదరులపై కేసు

ఇల్లెందు, మార్చి 8: పేకాట జూదరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాలు.. స్థానిక సత్యనారాయణపురం సమీపాన పొలంలో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్, ఇల్లెందు పోలీసులు వెళ్లారు. తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.82వేలు, మూడు బైకులు, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనపర్చుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు. నలుగురు పరారీలో ఉన్నారు.

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఐఈడీ పేలి మహిళకు తీవ్ర గాయాలు

చర్ల, మార్చి 8: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీసుస్టేషన్ పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన కుంజం పాండే మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలి తీవ్రంగా గాయపడింది. అడివిలో కట్టెలు కొట్టేందుకు వెళ్లగా మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి కుంజం పాండేకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మూడు రోజుల క్రితం జరగ్గా ఆలస్యంలో వెలుగులోకి వచ్చింది. అటవీ గ్రామం నుంచి పాండేను వైద్యం కోసం చర్ల తీసుకువచ్చారు. చర్ల పోలీసుల సహకారంతో అంబులెన్సులో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరిలించారు. భద్రతా బలగాలే టార్గెట్‌గా మావోయిస్టులు అమర్చి ఉంటారని పోలీసులు బావిస్తున్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

బూర్గంపహాడ్, మార్చి 8: జగిత్యాల జిల్లా రాయకల్‌లో దళిత ఆశావర్కర్‌పై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో శనివారం సీఐటీయూ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. పలికినేను తిరీస్, దామోదర్‌రెడ్డి, ఆశా మిడ్డే మిల్ వర్కర్స్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మార్చి 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

అశ్వాపురం, మార్చి 8: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శనివారం వెంకటాపురం గ్రామంలోని ఆదర్శ యూత్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల వైపు మొగ్గు చూపుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ తాటి పూజిత, వెంకటాపురం మాజీ సర్పంచ్ మడకం సాధు, కోరెం రామారావు, బొర్రా శ్రీను, తాటి ఈశ్వర్, తాటి వెంకటేశ్వర్లు, సోయం కృష్ణమూర్తి, తాటి నాగేశ్వరరావు, కోండ్రు రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పర్ణశాల ఆలయానికి ఇత్తడి కవచం ఏర్పాటు

ముఖ మండపానికి ఏర్పాటు చేసిన ఇత్తడి కవచం

పర్ణశాల, మార్చి 8: హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మీ ఆలయ అధికారుల కోరిక మేరకు పర్ణశాల రామయ్య ముఖ మంటపం ద్వారానికి మొత్తం తలుపులతో సహా ఇత్తడి తొడుగు చేయించారు. సుమారు రూ.3 లక్షలతో ఈ కవచం ఏర్పాటు చేశారు. దాత మహాలక్ష్మీకి ఆలయ ఈవో రమాదేవి, పర్ణశాల ఆలయ ఇన్‌చార్జి, అర్చక సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

కరకగూడెం, మార్చి 8: కుటుంబ కలహాలతో వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వలస ఆదివాసీగూడెం నీలాద్రిపేట గ్రామానికి చెందిన సోడె మానయ్య(30) భార్య గంగమ్మకు కొంతకాలంగా కలహాలు జరుగుతున్నాయి. మద్యానికి బానిసైన మానయ్య మద్యం మత్తులో మృతి చెంది ఉన్నాడు. గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందిచడంతో ఎస్ఐ రాజేందర్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడు బాబాయ్ సోడె మడకం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.